**GOVERNMENT OF KARNATAKA**

**KARNATAKA SCHOOL EXAMINATION & ASSESSMENT BOARD**

**MODEL QUESTION PAPER - 1**

**II PUC**

**SUBJECT : TELUGU (05)**

**MAX. MARKS: 80**

**TIME: 3 Hrs.**

---

**సూచన: విభాగము 'ఏ' నందలి ప్రశ్నలకు మొదటిగా రాసిన సమాధానమును మాత్రమే పరిగణింపబడును.**

**I. క్రింది వాటికి సరైన సమాధానములు వ్రాయండి.** **10 X 1 = 10**

1. తిక్కన ఇతర రచన ఏది?

(ఏ) నిర్వచనోత్తర రామాయణం (బి) ఉత్తర రామాయణం

(సి) చంపూరామాయణం (డి) మొల్ల రామాయణం

2. శీతార్తుడై యున్నవాడు ఎవరు?

(ఏ) మగ పావురం (బి) బోయవాడు

(సి) ఆడ పావురం (డి) తిక్కన

3. లక్ష్మణుడు సీతను ఏ నది తీరాన వదిలి పెట్టాడు?

(ఏ) యమునా నది (బి) కృష్ణా నది

(సి) గంగా నది (డి) నర్మదా నది

4. ‘సీతాపరిత్యాగము’ పాఠమున ‘అయోనిజ’ ఎవరు?

(ఏ) రాముడు (బి) లక్ష్మణుడు

(సి) సీత (డి) భరతుడు.

5. 'సుమిత్రాత్మజుడు' అనగా ఎవరు?

(ఏ) సీతమ్మ (బి) రాముడు

(సి) భరతుడు (డి) లక్ష్మణుడు.

6. సీతా పరిత్యాగము కావ్యభాగము రాసిన కవి ఎవరు?

(ఏ) కంకంటి పాపరాజు (బి) తిక్కన

(సి) ఎఱ్ఱన (డి) దీపాల పిచ్చయ్య శాస్త్రి

7. అల్లసాని పెద్దన ఏ కాలం వాడు?

ఎ) 15 వ శతాబ్దము (బి)16 వ శతాబ్దము

(సి) 19 వ శతాబ్దము (డి) 18 వ శతాబ్దము

8. పద్మావతి తల్లి పేరును గుర్తించుము?

(ఎ) వకుళాదేవి (బి) లక్ష్మీదేవి

(సి) భూదేవి (డి) శ్రీదేవి

9. కళింగ యుద్ధము ఎప్పుడు జరిగెను?

ఎ) క్రీ. శ. 360 (బి) శ్రీ. పూ 360

(సి) క్రీ.శ. 260 (డి) క్రీ.పూ. 260

10. పిట్ట తగువు - పిల్లి తీర్పు పాఠ్యభాగంలో పక్షిపేరు తెలుపుము?

(ఎ) కపింజలం (బి) దీర్ఘ కర్ణంబుడు

(సి) దదికర్ణుడు (డి) ప్రాప్తకాలాజ్ఞుడు

**II. క్రింది పదాల ఆధారంగా ఖాళీలను పూరించండి. 5X1=5**

[డా॥ రావూరి భరధ్వజ, దీర్ఘకర్ణుడు, ఎండిపోయింది, మడుగు, తిమ్మప్ప, రామప్ప]

11 వేసవి వచ్చినపుడు మడుగు ..................................................

12. మూడు చేపలు ..................................................... లో ఉండేవి

13. శశము పేరు ..........................................................................

14. 'చీమ తల్లి విశ్వాసం' పాఠ్యభాగ రచయిత ................................

15. కనకదాసు మొదటి పేరు .....................................................

**III. (16) క్రింది వ్యతిరేక పదములను జతపరచి రాయండి.** **5x1=5**

| | |
|---|---|
| a. వివేకం. | i. చీకటి |
| b. న్యాయం | ii. తరుగు |
| c. ఆరోగ్యం | iii. అన్యాయం |
| d. వెలుగు | iv. అనారోగ్యం |
| e. పెరుగు | v. అవివేకం |
| | vi. దుఃఖం. |

## విభాగము - బి

**IV. క్రింది వానిలో ఒక దానికి పద్యం పూరించండి.** **1x3=3**

17. శరణము నొచ్చినం ........................................................... గొంకు వోయెడిన్.

18. ఆపురి బాయకుండు ....................................................... డలేఖ్య తనూ విలాసుడై.

**V. క్రింది పద్యాలలో ఒకదానికి బావం రాయండి.** **1x3=3**

19. అవ్విధ మిట్టులను వినుఁ డబ్బదళాక్షుఁడు జీర్ణ వస్త్రమే
నివ్వటిలంగఁ గట్టికొని నేరుపుగా నొక ప్రాత కుప్పసం
బవ్వల నొప్పగాఁ దొడిగి, యవ్వ విధంబున వంగిలేచుచును
నవ్వుచు గొండ డిగ్గి తన నాణెము లొకులకెల్లఁ జూపుచున్.

20. భావోత్పన్న సమాన రూపులను నా బంగారపు గొండలన్
హేవ కాడ్రులఁ బొట్ట బెట్టికొని నన్నేడ్పించుచున్నా విటుల్
నీ వాల్లభ్యము భూప్రజాళికి సుఖానకంబుఁ జేకూర్చనా?
జీవోపద్రకారి సంగరములన సృష్టించి చంపింపనా?

**VI. క్రింది వానిలో మూడింటికి సందర్భ సహిత వాఖ్యలు రాయండి** **3x3=9**

21. నీ పలుకులు సాధు సమ్మతములే

22. కవియైన వాడు పరిహాసానికి ఎక్కుడు సావకాశం కల్పించే వ్యక్తి

23. ఈ ఎండలకు తట్టుకోవడం కష్టంగా ఉంది

24. మీలో ఎవరు మోక్షానికి వెళతారు?

## విభాగము - సి

**VII. క్రింది వానిలో నాల్గింటికి సమాధానాలు రాయండి.** **4x4=16**

25. కణ్వముని శకుంతలకు చేసిన హిత బోధ లేవి?

26. ఆనందమయం ఈ జగతి హృదయం ఎట్లు? విచారించండి.

27. పోతన పద్య మాధుర్యాన్ని గూర్చి రాయండి.

28. జోగు జలపాతాన్ని గూర్చి వర్ణించండి.

29. రామన్ దేశ భక్తి గూర్చి రాయండి.

30. చారిత్రక ఉగాదిని గురించి వివరించండి.

**VIII. క్రింది వానిలో ఒక దానిని గూర్చి రాయండి.** **1x5=5**

31. 'ఎవరు దొంగ?' నాటికలో చౌదరి పాత్ర గురించి రాయండి.

32. 'ఎవరు దొంగ?' నాటికలోని సామాజిక సందేశాన్ని విశ్లేషించండి?

## విభాగం - డి

**IX. క్రింది వానిలో రెండింటిని విడదీసి సంధిపేరు సూత్రము రాయండి.** **2x2=4**

33. పాపాత్ముడు

34. ప్రియోక్తి

35. దివ్యౌషధము

36. అత్యంత

**X. క్రింది వానిలో రెండింటికి సామెతలు రాయండి. 2x2=4**

37. ఇంట గెలిచి రచ్చగెలువ మన్నట్లు

38. రాజుల సొమ్ము రాళ్ళ పాలు

39. అందితే సిగ అంతుకుంటే కాళ్ళు

40. పువ్వు పుట్టగానె పరిమిళించి నట్లు

**XI. క్రింది పద్యపాదమునకు గల గణవిభజన చేసి యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి. 1x3=3**

41. పొట్టసాగుచు నుండెద భూమిమీద

**XII. క్రింది వానిలోని అలంకారాన్ని వివరించండి. 1x3=3**

42. ధేనువును బాయజాలని వత్సంబును బోలి

**XIII. క్రింది వానిలో ఒక దానికి సమాధానం రాయండి. 1x5=5**

**43. దీనిని తెలుగునకు అనువదించండి.**

43. Speak kind and sweet words. Have satsang of mahatmas. Eat moderately. Take care of your health. Cultivate fellow feeling and universal brother wood. Be on the alert. Speak little.

**(లేదా)**

**44. దీనిని సంక్షిప్తీకరించండి.**

కళ తత్వశాస్త్రము కాదు. కళ చరిత్ర కాదు. కళ భౌతిక శాస్త్రము కాదు. గాలిలో మేడలు కట్టుట కళ కాదు. భౌతికశాస్త్ర తత్వశాస్త్రము వలె యుక్తివాదము పై ఆధారపడుకున్నాను, చారిత్ర వలె గత కాలమున జరిగిన సంగతులను గ్రహించునది కాకపోయినను, కళయందు కూడ ప్రత్యేకమగు క్రమము విలక్షణమగు సత్యము

గోచరించుచుండును. అస్పష్టమైన క్రమబద్ధము కాక చెల్లాచెదురై యున్న మనో వికరములకు విశిష్టము, క్రమలబ్ధమునగు స్వరూపము నొసంగుటయే కళ యొక్క ప్రత్యేకత, కళ ఆకాశహర్మ్యాలను నిర్మించునది గాక ప్రతిభావంత మగు సృష్టిని గావించునదియని మనము గ్రహింపవలెను.

**XIV. క్రింది వానిలో ఒకదానిని గురించి వ్యాసము రాయండి. 1x5=5**

45. ప్రపంచ శాతి.

46. విద్యార్థులకు రాజకీయాలు అవసరమా

**********